0202

**B**

Total No. of Questions - 16

Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | |

## Part - II

## TELUGU, Paper - II

## (Second Language)

*Time : 3 Hours* *Max. Marks : 100*

**సూచనలు :** 1) ప్రశ్న పత్రం ప్రకారం వరుస క్రమంలో సమాధానాలు రాయాలి.

2) ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.

**I.** క్రింది పద్యాలలో ఏదైనా ఒక పద్యానికి ప్రతిపదార్థము తాత్పర్యాలను రాయండి. 1 × 8 = 8

1) కరి తురగాది ఘట్టనయు గాలియు నొందె యొంటి నున్న య
త్తరువు? ననేక భూరుహవితానము గుంపయి పేర్చి బాధలం
బొరయునె? యన్నదమ్ములను బొందిన నేరి కసాధ్యు; లట్లు గా
కెరవయి నిల్చినం గెలని కిల్లిదమై పటివోదు రెంతయున్.

2) మీ ఉల్లాసము దేహదార్ఢ్యము సదా మీ ఆత్మ శక్త్యాదులిన్
శ్రేయో వృద్ధులు గోరి యాశ్వినులు దారేయింబవల్ గావఁగా
నేయేరోగములున్న నేమి వినుడీరెక్కాలమీయూర్విలో
నాయుర్వేదము నాదరించి కనుడీ యారోగ్యమాయుష్యముల్.

**II.** క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

1) ధృతరాష్ట్రునికి ఆయా సందర్భాలలో విదురుడు చెప్పిన నీతులు తెలపండి.

2) 'ఆరుద్ర పురుగు' కవితా సారాంశాన్ని రాయండి.

**III.** క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

1) హరిజనోద్యమం కోసం అరిగె రామస్వామి చేసిన కృషిని తెలపండి.

2) మాతాజీ మహారాణి, మేడం బికాజీ రుస్తుంకామాల పోరాట స్ఫూర్తిని వివరించండి.

IV. క్రింది వానిలో ఏవైన రెండు ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానం రాయండి. 2 × 4 = 8

1) దుష్టపంచాయితి నాటిక ఇతివృత్తాన్ని వివరించండి.

2) చంద్రం పాత్రను వివరించండి.

3) 'అహింస' గెలుపును నాటిక ద్వారా దాశరథి నిరూపించిన విధానాన్ని రాయండి.

4) అగ్గిరావు పాత్రను పరిచయం చేయండి.

V. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2 × 3 = 6

1) నీ కొడుకు సుల్లము సున్నటు లాడఁగూడునే.

2) ఇంటిలో చీకటి యుండకున్నె

3) భారతాన్ని పఠియించక వ్యాసర్షిని తిట్టబోకు

4) సూరీడు ఆకాశంలో తెల్లపజ్రంలా కనిపిస్తాడు

VI. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2 × 3 = 6

1) ఎప్పటికీ అహింసే గెలుస్తుంది.

2) ఆసక్తంతా బస్తీమీద ఆశంతా ఆస్తీమీద

3) వాన వరదకు మట్టికొట్టుకుపోతే?

4) మా ఊరు వైకుంఠం కంటే గొప్పది.

VII. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సంగ్రహ సమాధానములు రాయండి. 2 × 2 = 4

1) ఆర్యుల విషయంలో విదురుడు చెప్పిన నీతులు ఏవి?

2) తల్లి లేక పోవడం వలన బాల శివునికి కలిగిన నష్టాలను కవి వర్ణించిన తీరు తెలుపండి.

3) విద్యను గురించి గోలకొండకవులు ఏమి చెప్పారు?

4) కవి భారత దేశాన్ని దేనితో పోల్చాడు? ఎందుకు?

VIII. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సంగ్రహ సమాధానాలు రాయండి. 2 × 2 = 4

1) ప్రకృతి– సంస్కృతికి భేదాన్ని రాయండి.

2) ఎటువంటి విషయాల మీద రామస్వామి ఉపన్యాసాలు ఇచ్చేవాడు?

3) విప్లవ పంథాలో నడిచిన శాంతిఘోష్ సునీతి చౌదరీలను గురించి తెలపండి.

4) తెలంగాణ పదాలను తెల్పండి.

IX. క్రింది ప్రశ్నలలో ఆరింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6 × 1 = 6

1) సౌజన్యానికి నిధి ఎవరు?
2) ఉదకము అనగా ఏమిటి?
3) గోల్కొండకవుల సంచికలో కవులెందరు?
4) శాంతి పద్యం ఎవరిది?
5) పాడిలేని ఇల్లు ఎటువంటిది?
6) కవి ఏ భూతం కూలాలని ఆశిస్తున్నాడు.
7) బుద్ధుడు ఎక్కడికి చేరుకున్నాడు?
8) 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' ఎవరి రచన?

X. క్రింది ప్రశ్నలలో ఆరింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6 × 1 = 6

1) తెలుగు భాష ఏ భాషా కుటుంబానికి చెందినది?
2) రామస్వామి ఎలవాడ జైలులో ఎవరిని కలిశాడు?
3) చరిత్రలో 1945 సంవత్సరాన ఏం జరిగింది?
4) 'విప్లవమాత' ఎవరు?
5) 'గుండీ' అనే పదం ఎలా వచ్చింది.
6) 'భారత ప్లేటో' అని ఎవరికి పేరు?
7) రామస్వామి ఏ సంవత్సరంలో జన్మించాడు?
8) 1942 లో గాంధీ పుట్టినరోజు జరిపి జైలుకు వెళ్ళింది ఎవరు?

XI. క్రింది వానిలో ఒకదానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. 1 × 6 = 6

1) ఉత్పలమాల 2) ఆటవెలది 3) శార్దూలం

XII. క్రింది ప్రశ్నలలో ఆరింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6 × 1 = 6

1) పద్యాలు ప్రధానంగా ఎన్ని రకాలు?
2) మత్తేభంలో ఏయే గణాలుంటాయి?
3) చంపకమాలలో ప్రతిపాదానికి ఎన్ని అక్షరాలుంటాయి?
4) "UUU" ఇది ఏ గణం?
5) సూర్యగణాలు ఎన్ని?
6) ప్రాస అనగా నేమి?
7) కందపద్యంలో బేసిగణంగా ఏ గణం ఉండకూడదు.
8) ఆటవెలది పద్యంలో ఎన్ని పాదాలుంటాయి.

**XIII.** క్రింది వానిలో **ఒకదానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి.? **1 × 6 = 6**

1) ఉత్ప్రేక్ష 2) ఛేకానుప్రాస 3) అతిశయోక్తి

**XIV.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. **6 × 1 = 6**

1) అలంకారాలు ప్రధానంగా ఎన్ని రకాలు?

2) 'జలజల కాలువలు గలగల పారెను' ఇది ఏ అలంకారం?

3) 'ఉత్ప్రేక్ష' అంటే ఏమిటి?

4) గోరంతను కొండంతలుగా వర్ణించేది ఏ అలంకారం?

5) 'నా శిరమున పోసికొంటిని నిశింపని దుఃఖాపుటగ్ని ఖండముల్' ఇది ఏ అలంకారం?

6) శబ్దాలంకారం అనగానేమి?

7) ఉపమేయం అంటే ఏమిటి?

8) వృత్త్యనుప్రాసకు ఉదాహరణ తెల్పండి.

**XV.** ఈ క్రింది విషయాన్ని 1/3 వంతు సంక్షిప్తీకరించండి. **1 × 6 = 6**

1914 లో ఢాకాలో జన్మించిన ఉజ్వల, విప్లవోద్యమంతో సంబంధమున్న జమీందారు కూతురు 14 సంవత్సరాలు ఉన్నప్పుడు. తండ్రి ఆమెను ఆయుధాలు చేరవేసే పనికి ఉపయోగించుకున్నాడు. ఉజ్వల తన మెట్రిక్యులేషన్ చదువు పూర్తి చేసుకున్న అనంతరం స్నేహితులను కలిసే నెపంతో విప్లవ సహచరులను చేరుకుంది. అక్కడున్న భవానీ భట్టా చార్య, రవి బెనర్జీ, మనోరంజన్‌లతో కలిసి డార్జిలింగ్ గవర్నర్‌ను రేసుకోర్టులో పేల్చివేసే ఎత్తుగడను వేసుకుంది. తృటిలో ఆ గురి తప్పి పోవడంతో ఎంతో చాకచక్యంగా పారిపోయినప్పటికీ చివరిగా పట్టుబడి జైలుకు వెళ్ళింది. విడుదలైన తరువాత నేతాజీ సైన్య విభాగాన్ని నడపటంలో పాలు పంచుకుంది. స్వాతంత్ర్యానంతర కాలంలో సమాజసేవ చేయడమే కాక 'పాల్ నికేతనం' అనే సంస్థను నడిపింది. 1948 లో పేరుపొందిన విప్లవకారుడు భూపేంద్ర రక్షిత కిషోర్‌ను వివాహమాడింది.

**XVI.** అ) క్రింద పేర్కొన్న పదాలను ఆధారంగా చేసుకుని విద్యార్థి డాక్టర్‌తో సంభాషణను రాయండి. **1 × 5 = 5**

క్రికెట్ ఆడటం – దెబ్బతగలడం – నొప్పి – ఫస్ట్‌ఎయిడ్ – మందులు – కాపడం – పథ్యం

ఆ) క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

1) నామవాచకం అంటే ఏమిటి?

2) భాషాభాగాలు ఎన్ని రకాలు?

3) నామవాచకానికి మరొకపేరు?

4) '<u>ఆమె</u> సౌందర్యవతి' – '<u>ఆమె</u>' ఏ భాషాభాగం?

5) 'అప్పుడు' అన్నది ఏ భాషాభాగం?